ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 122 బుధవారం 25-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

బంజారా ఆత్మగౌరవానికి ప్రతీకగా సేవాలాల్ మహరాజ్ ఆలయం..

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



(నాగర్‌కర్నూల్)

బంజారా సమాజ ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ పేరిట నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవ ర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మద్దిమడుగులో మహత్తర ఆలయాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బంజారా సమాజ ఆత్మగౌరవానికి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు, విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు ఈ ఆలయం ప్రతీకగా నిల వనుందని మంత్రి తెలిపారు. ఈనెల 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో మంత్రి అడ్లూరి మద్దిమడుగును సందర్శించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, గిరిజన ఎమ్మెల్యే బాలు నాయక్, ట్రైకార్ మాజీ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సబ్ కలెక్టర్ సలోని చాబ్రా. అధికా రులతో కలిసి ఆలయ ప్రాంగణం, ముఖ్య మంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబం ధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టాల్సిన ఏర్పా ట్లపై సమీక్షించారు. సభా ప్రాంగణం, వేదిక, ప్రజల రాకపోకలు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశా లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ము ఖ్యమంత్రి పర్యటనకు వచ్చే ప్రజలకు, భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయా లని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక గురువుగా, గొప్ప సామాజిక మార్గదర్శిగా చిరస్థాయిగా నిలిచారని తెలిపా రు. సమాజంలో ఐక్యత, సద్భావన, నైతిక విలువలు, సేవాభావాన్ని పెంపొందించేందు కు ఆయన చేసిన బోధనలు నేటికీ ఎంతో ప్రాసంగికమని పేర్కొన్నారు. మద్దిమడుగులో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం చేపట్టడం బంజారా సమా జం యొక్క ఆధ్యాత్మిక ఆకాంక్షలకు గౌరవం కల్పించడమేనని తెలిపారు.

ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోవడంతోనే డ్రగ్స్ బారిన యువత..

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి -



(హైదరాబాద్)

దేశంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న డ్రగ్స్ వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కవాడిగూడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "దేశానికి యువత ప్రధానమైన ఆస్తి. ప్రపంచంలోనే భారత్‌లో యువ జనాభా ఎక్కువగా ఉంది. పంజాబ్‌లో యువత డ్రగ్స్‌కు బానిసై నిర్వీర్యం అవుతోంది. దేశాన్ని, యువతను రక్షించుకునేందుకు 'నషా ముక్త్ భారత్' కోసం పని చేయాలని ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. కొందరు డ్రగ్స్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దేశ వ్యతిరేక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు. ఉ మ్మడి కుటుంబాలు తగ్గిపోవడం.. మత్తు పదార్థాల వినియోగానికి కారణమవుతోంది. పట్టణ ప్రాంతాల్లో 25శాతం యువత డ్రగ్స్ వినియోగిస్తోంది. తల్లిదండ్రులకు దూరంగా ఉన్న పిల్లలకు.. కొత్త పరిచయాలు ఏర్పడి వీటి వినియోగం పెరిగిపోతోంది. నషా ముక్త్ భారత్ ఉద్యమంలో బస్తీ స్థాయి నుంచి భాగస్వామ్యం చేస్తూ అధికారులతో కమిటీలు వేస్తాం. మొదటి దశలో డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే సమాచారాన్ని సేకరిస్తున్నాం. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలని నిర్ణయించాం. ప్రభుత్వమే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడు, విద్యా సంస్థలు భాగస్వామ్యం అయితేనే డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దవచ్చు. మాదక ద్రవ్యాల ఉత్పత్తి, సరఫరా చేస్తున్న వారే మన లక్ష్యం. డ్రగ్ ఫ్రీ వారియర్స్‌గా తల్లిదండ్రులు, యువత మారాలి. డ్రగ్స్ నిరోధించేందుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేస్తాం. మన దేశంలోకి వాటిని తీసుకువస్తున్న వారిని గుర్తించేందుకు దేశ సరిహద్దుల్లో జాగిలాల సంఖ్యను పెంచుతున్నాం. పేద ప్రజలు మత్తు పదార్థాల బారిన పడితే వారి చికిత్స కోసం పునరావాస కేంద్రాల సంఖ్య పెంచాలని చూస్తున్నాం. 50 కోట్ల మంది యువతకు నషా ముక్త్‌పై అవగాహన కల్పిస్తాం.


తెలంగాణ ప్రభుత్వం క్రీడా మైదానాలు పెంచాలి. ప్రభుత్వ భూములు అమ్ముకుండా స్పోర్ట్స్ సెంటర్స్‌గా వాటిని తీర్చిదిద్దాలి. డ్రగ్స్ నుంచి బయటపడిన వాళ్లకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలి. తెలంగాణలో ఈగల్ టీమ్ అద్భుతంగా పని చేస్తోంది. భారతీయ జీవన విధానం ప్రపంచానికి ఆదర్శం. డ్రగ్స్‌పై అవగాహన కల్పించేందుకు మొదటి దశలో మూడు రోజుల పాటు పాదయాత్ర చేస్తున్నాను. ఈనెల 25న ఉదయం అంబర్ పేట నుంచి పాదయాత్ర మొదలై 27న జూబ్లీహిల్స్ భారతీయ విద్యా భవన్ వద్ద ముగుస్తుంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

ఓఆర్ఆర్ గ్రీన్‌బెల్ట్‌కు రోజుకు 6 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీరు..

(హైదరాబాద్)

హైదరాబాద్ నగరంలోని పచ్చదనాన్ని కాపాడటంతోపాటు నీటి వనరుల సంరక్షణకు హెచ్ఎండీఏ కీలక ముందడుగు వేసింది. పారిశ్రామిక అవసరాల అనంతరం శుద్ధి చేసిన మురుగునీటిని నగరంలోని గ్రీన్‌బెల్ట్ నిర్వహణకు వినియోగించేందుకు హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్‌సీసీబీ)తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం రోజుకు ఆరు లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీటిని ఓఆర్ఆర్ పరిసరాల్లోని మొక్కలు, పచ్చదనం నిర్వహణకు సరఫరా చేయనున్నారు. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో ఉన్న హెచ్‌సీసీబీకి చెందిన అవిన్యా ఉ త్పత్తి కేంద్రం నుంచి ఈ నీటిని సరఫరా చేయనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ఎగ్జిట్ 4 నుంచి ఎగ్జిట్ 8 మధ్య ఉన్న గ్రీన్‌బెల్ట్‌తోపాటు హెచ్ఎండీఏ నిర్వహణలోని ఇతర పచ్చదనం ప్రాంతాల్లోని మొక్కలకు నీటిని అందించనున్నారు. దీంతో మొక్కల పెంపకం, సంరక్షణ కోసం మంచినీరు, భూగర్భ జలాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గనుంది. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది.

హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్, బీపీపీ ఓఎస్‌డీ (ఇన్‌చార్జి) రోహిత్ గోపిడి, హెచ్‌సీసీబీ అవిన్యా ప్లాంట్ ఫ్యాక్టరీ మేనేజర్ మాధవన్ పిళ్లెతోపాటు ఇరు సంస్థల ఉన్నతాధికారులు సంతకాలు చేశారు. ఒప్పందం పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, ఇటీవల ఎలినో పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరుల సంరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. శుద్ధి చేసిన మురుగునీటిని పట్టణ పచ్చదనం కోసం వినియోగించడం ద్వారా భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గుతుందని, విలువైన మంచినీటి వనరులను భవిష్యత్తు అవసరాలకు కాపాడుకోవచ్చని తెలిపారు. వాతావరణ మార్పులను తట్టుకోగల



పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇటువంటి భాగస్వామ్యాలు దోహదపడతాయని అన్నారు. ఓఆర్ఆర్ వెంట ఉన్న గ్రీన్‌బెల్ట్‌ను ఏడాది పొడవునా పచ్చగా ఉంచాలంటే నిరంతర నీటి సరఫరా అవసరమని రోహిత్ గోపిడి పేర్కొన్నారు.

శుద్ధి చేసిన పారిశ్రామిక వ్యర్థ జలాలను ఈ అవసరాలకు మళ్లించడం వల్ల మంచినీటి వనరులపై అదనపు భారం పడకుండా పచ్చదనాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. హెచ్‌సీసీబీ ఇంటిగ్రేటెడ్ సప్లై చైన్ విభాగం అధిపతి అవినాష్ కాంత్ కుమార్ మాట్లాడుతూ, తమ అవిన్యా తయారీ కేంద్రం పరిధిని దాటి ప్రాంతీయ పర్యావరణ పరిరక్షణకు కూడా సంస్థ బాధ్యతాయుతంగా సహకరించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కుదరడంలో హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ దొనేపూడి చక్రపాణి, ఫారెస్ట్ మేనేజర్ నిఖిల్ రెడ్డి, హెచ్‌సీసీబీ పబ్లిక్ అఫైర్స్ అండ్ కమ్యూనికేషన్స్ మేనేజర్ కె.కృష్ణ కశ్యప్ కీలకంగా వ్యవహరించారు. రోజుకు ఆరు లక్షల లీటర్ల చొప్పున ఏడాది పొడవునా నీటిని వినియోగించగలిగితే, ఓఆర్ఆర్ గ్రీన్‌బెల్ట్ నిర్వహణలో గణనీయమైన మార్పు వచ్చే అవకాశం ఉంది.

ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ : మంత్రి పొంగులేటి

(హైదరాబాద్)

హైదరాబాద్ మహానగరంలో పేదలకు సొంతిల్లు అందించే లక్ష్యంలో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి దాదాపు రూ.50 నుంచి రూ. 60 లక్షల విలువైన ఆస్తిని అందించడంతో పాటు, ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. సామాన్యుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ క్రమంలో ఇందిరమ్మ టవర్స్‌కు తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా)లో రిజిస్ట్రేషన్ పూర్తి కావడం ఒక కీలక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ఒక ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టు తొలిసారిగా రెరాలో నమోదు కావడం ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మంగళవారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్లు అప్పగించే వరకు ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనంతో ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. శంకుస్థాపన జరిగిన ఏడాదిలోపు టవర్ల నిర్మాణం పూర్తి



చేసి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగిస్తామని చెప్పారు. రెరాలో రిజిస్ట్రేషన్ కావడం వల్ల నిర్మాణంలో జాప్యం జరిగినా, నిబంధనలను ఉ ల్లంఘించినా లబ్ధిదారులు నేరుగా రెరాకు ఫిర్యాదు చేసే అవకాశం లభించిందన్నారు. ఫిర్యాదు అందితే బిల్డర్లకు నోటీసులు జారీ చేయడంతో పాటు, సంతృప్తికరమైన వివరణ లేకపోతే జరిమానా కూడా విధించే అవకాశం ఉంటుందన్నారు.

మహిళలకు సర్కార్ గుడ్ న్యూస్..

నవంబర్ 26 నుంచి కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ..

(హైదరాబాద్)

తెలంగాణలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఈ పంపిణీ కార్యక్రమాన్ని నవంబర్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం రెండోసారి చీరలను కానుకగా అందించనుంది. ఈసారి గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళలకు కలిపి కోటి చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల మంది మహిళలకు చీరలు అందించనున్నారు. మహిళల అభిరుచులకు అనుగుణంగా ఆకర్షణీయమైన చిలకపచ్చ రంగులో ప్రత్యేకంగా చీరలను రూపొందించారు. రెండు రకాల డిజైన్లలో వీటిని సిద్ధం చేశారు.

18 ఏళ్లు నిండిన మహిళలు అర్హులు.. మొత్తం కోటి చీరల్లో



95 లక్షలు పాలిస్టర్ చీరలు కాగా, మరో 5 లక్షలు పాలీకాటన్ చీరలు ఉన్నాయి. రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో 18 ఏళ్లు నిండిన మహిళలను ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన మహిళలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు చూపించి చీరలను పొందవచ్చు. మహిళలకు పండుగ కానుకగా చీరలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది.

బెంగాల్‌లో ట్రిబ్యునళ్ల సంఖ్యను పెంచండి : సుప్రీం

(దిల్లీ)

పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై దాఖలవుతున్న అప్పీళ్లను విచారించేందుకు మరిన్ని ట్రిబ్యునళ్లను పెంచాలని, కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని (ఈసీ)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికలు జరగనున్న అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఓటర్ల పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపును సవాలు చేసే అప్పీళ్లు, పేర్ల చేర్పును సవాలు చేసే అప్పీళ్లు అనే రెండు విభాగాలుగా కేసులను విభజించాలని ట్రిబ్యునళ్లకు ధర్మాసనం సూచించింది. ఓటర్ల పేర్ల చేర్పును సవాలు చేసే అప్పీళ్లకు అంత అత్యవసరం లేదని, వాటిని



ఆ తర్వాత విచారించవచ్చని పేర్కొంది. ముఖ్యంగా కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే ఓటర్లకు సంబంధించిన అప్పీళ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపింది. అప్పీలేట్ ట్రిబ్యునళ్లను ప్రజలు సులభంగా చేరుకునేలా, పెండింగ్‌లో ఉన్న అప్పీళ్లను త్వరగా పరిష్కరించేందుకు కోల్‌కతాలోని వివిధ ప్రాంతాల్లో అనువైన భవనాలను గుర్తించాలని ఈసీని ఆదేశించింది.

సంగీత సరస్వతి బాల మురళీ

నవంబర్ 22... బాల మురళీ కృష్ణ వర్ధంతి

ప్రపంచ ప్రజల భాష సంగీతం. మనసును కదిలించేది, మనిషిలో చైతన్యాన్ని రగిలించేది సంగీతం. శిశుర్వేత్తి... పశుర్వేత్తి... వేత్తిగాన రసఃఫణిః అని సంగీత ప్రాధాన్యత గురించి చెప్పారు. అవధు లెరుగనిది, ఎల్లలు ఒల్లనిది, భాషాభేదాలు లేనిది. ప్రాంతీయతలు తెలియనిది సంగీతం ఒక్కటే. కర్నాటక సంగీతం అనగానే వెంటనే స్ఫురణకు వచ్చే పేరు మంగళంపల్లి బాల మురళీకృష్ణ. సంగీతాన్ని ఔపోసన పట్టిన మహాను భావుడు బాలమురళి. కీర్తనలు, ఎంకి పాటలు, తత్వాలు, లలిత గీతాలు, భక్తి గీతాలు... ఆయన పాడింది పాట, ఆలపించింది రాగం అన్నట్లుగా ఉంటుంది. వేలాది కాసెట్లు, రికార్డు విడుదల చేశారు. బాలమురళి కేవలం గాయకుడే కాదు, వాగ్గేయకారుడు కూడా. 72 మేళ కర్తల్లో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు ఆయన. లవంగి, త్రిశక్తి, మహతి లాంటి పెక్కు రాగాలు సృష్టించిన సంగీత సరస్వతి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాల మురళీకృష్ణ.



మంగళంపల్లి బాలమురళీకృష్ణ (జూలై 6, 1930 – నవంబర్ 22, 2016) కర్ణాటక సంగీత గాయకుడు, వయొలిన్ విద్వాంసుడు, వాగ్గేయ కారుడు, సినీ సంగీత దర్శకుడు, నటుడు గాయకుడు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించు కున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేశారు. వయోలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలరు . భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు సంగీతాన్ని అందించారు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు.

మంగళంపల్లి బాలమురళీకృష్ణ 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకర గుప్తంలో పట్టాభి రామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణించడంతో అమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. కొచ్చర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేసి, మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి వద్ద చేరాడు. తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన ప్రముఖ సంగీత కారుడు, వేణువు, వయోలిన్, వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్ గా శంకర గుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవారు. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయ వాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య, ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధ నోత్సవాల సందర్భంగా మొట్ట మొదటి సారిగా కచేరి చేశారు. ఇదే కార్యక్రమంలో అతని గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ ఆయన పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచారు.తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగారు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతు డైన సంగీత ప్రియుడుండేవాడు. అతని మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించారు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్ధులను చేసే గాత్రం, బాణీ సమకూర్పులో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీత కారులతో కలిసి పనిచేశాడు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఈ తరహా కచేరీ మొట్టమొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి, తర్వాత పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేశారు. ఈ కచేరీలు దేశంలో ప్రజాదరణ తీసుకు రావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించడానికి దోహద పడ్డాయి.

1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మీ పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా ఆయన గాయకు డుగా, సంగీత దర్శకుడిగా చిత్రరంగానికి పరిచయమైనారు. తర్వాత ఆయన గాత్రధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు ఆయన చేత పాడించారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎన్. వి. రంగారావు హిరణ్య కశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో నారదుడిగా నటించారు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడారు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజ నేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమే నీ బాస ఓ మూగ మనసా, మేఘ సందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. హంసగీతెలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. 1976లో ఉత్తమ నేపథ్య గాయకుడిగా మంగళంపల్లి జాతీయ అవార్డు అందుకున్నారు. కన్నడ సినిమా మధ్వాచార్యకు అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, 1987లో ఉత్తమ సంగీత దర్శకుడిగాను జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. 2001లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సంగీతంలో విశిష్ట పురస్కారం అందుకున్నారు. కర్నాటక సంగీతకారులలో పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అన్ని 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. జాతీయ పురస్కారాలతో పాటు ఎన్నో విశ్వవిద్యాలయాల నంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సినీ సంగీత దర్శకునిగా, సినీ గాయకునిగా జాతీయ అవార్డులు, సంగీత కళానిధి, గాన కౌస్తుభగాన, కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి, జ్ఞాన శిఖామణి, జ్ఞాన చక్రవర్తి, గాన పద్మం, నాథ జ్యోతి, సంగీత కళా సరస్వతి, నాథ మహర్షి, గంధర్వ గాన సామ్రాట్, జ్ఞాన సాగర తదితర లెక్కలేనన్ని బిరుదులు వరించాయి. ఆయన తన గాత్రంతోనే కాకుండా వయోలిన్, మృదంగం తోనూ ఖ్యాతి గడించారు. ఆయన అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశారు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడారు. అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 25వేలకు పైగా కచేరీలు ఇచ్చిన గొప్ప గాయకుడు మంగళపల్లి బాలమురళీ కృష్ణ.

సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి

దత్తాత్రేయ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలంగాణ చౌక్ లోని దత్తాత్రేయ ఆలయం వద్ద తాటికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ముందుగా పట్టణ ప్రజలకు కార్తిక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని,కార్తీక పౌర్ణమికి విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని ప్రతి పౌర్ణమికి భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు,ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావం, ఆధ్యాత్మిక చింతనను భక్తి భావాన్ని పెంపొందిస్తాయని



వారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, నిర్వాహకులు దాస్,విజయ్ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా గాయత్రి యజ్ఞం..

(ప్రత్యక్ష సాక్షి, జగిత్యాల టౌన్)

లోక కళ్యాణార్థం కార్తీక పౌర్ణమి సందర్భంగా గాయత్రి జ్ఞాన మందిర్ జగిత్యాలలో మా గాయత్రి యజ్ఞము మృత్యుంజయ హోమము నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమాన్ని కనపర్తి నాగభూషణం నిర్వహించగా మంచే గంగారాం సహాయకునిగా యజ్ఞకర్తలుగా నలుమాచు రాజశేఖర్ రమ దంపతులు నిర్వర్తించారు. జే శెట్టి సదాశివ్ దంపతులు, దంపతులు, హద్దునూరి నాగేంద్రం, రాగిళ్ల చంద్రశేఖర్, విష్ణువర్ధన్, కనికరం లచ్చన్న, లంబ తిరుపతి, చింత భీమన్న, విలేఖరి శ్రీశైలం, రాజన్న, సంపత్, గంగాధర్, శంకర్, కొమరవెల్లి లక్ష్మి, రమేష్ చంద్ర, భక్తులు కార్యకర్తలు పూరజనులు విచ్చేసి భక్తి ప్రార్థనలు నిర్వర్తించారు. తదుపరి ఆశీర్వచనము తీర్థప్రసాద అన్నప్రసాద వితరణ జరిగినదని అధ్యక్షుడు కొమరవెల్లి లక్ష్మీనారాయణ తెలియజేశారు.



రిపబ్లిక్ డే క్యాంపుకు అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థిని ఎంపిక



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని బి. లాస్య ప్రతిష్టాత్మక రిపబ్లిక్ డే క్యాంపునకు ఎంపికైంది. హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు ఆమె అర్హత సాధించింది. నిజామాబాద్ గ్రూపు పరిధిలోని ఎన్‌సీసీ క్యాడెట్‌గా, 9 తెలంగాణ బెటాలియన్‌కు ఆమె ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందుతాయని అన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లకు ప్రభుత్వం కల్పించే వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో లాస్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ అవకాశాన్ని దక్కించుకుందని తెలిపారు. రిపబ్లిక్ డే క్యాంపునకు చేరుకోవడానికి మూడు నుంచి నాలుగు దశల్లో జరిగే శిక్షణ శిబిరాల్లో ప్రతిభ కనబరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆయా శిబిరాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తే జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా లాస్యను అభినందించి, తదుపరి శిక్షణలోనూ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

టీఎన్జీవోస్ వ్యవసాయ శాఖ ఫోరం ఎన్నిక

సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి వేణుగోపాల్



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారుల ఫోరం ఎన్నికలు జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గాజే వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లాలోని పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు హాజరై ఫోరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన కమిటీ 2026 – 2027 సంవత్సరానికి గాను వ్యవసాయ విస్తరణ అధికారుల దాదాపు 60 మందికి పైగా టీఎన్జీవో సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు గాజే వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు అలాగే ఉద్యోగులందరూ టి ఎన్ జి ఓ ఎస్ సంఘం బలోపేతానికి కృషి చేయాలని జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ టీఎన్జీవో సంఘ సభ్యత్వము తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి అంచ కిరణ్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..

అధ్యక్షులుగా. కొత్త కొండ చంద్రకాంత్, కార్యదర్శిగా .కురుమ క్రాంతి కుమార్, కోశాధికారి .బూడిద శిల్ప,

అసోసియేట్ అధ్యక్షులు తీగల శశికుమార్, ఉపాధ్యక్షులు గాలి వినోద్ కుమార్, ఎన్ విశ్వ భాను, తమ్మె డా బోయినమురళి, ఎల్ లావణ్య, జాయింట్ సెక్రెటరీలుగా. గడ్డం కార్తీక్, ఎన్ సత్య ప్రకాష్, మురహరి దీక్షిత్, కోల కావ్య, అర్గనైజింగ్ సెక్రటరీ, వేములపల్లి కార్తీక్, పబ్లిసిటీ సెక్రటరీ, బళ్ళు భరత్, ఈసీ మెంబర్ లుగా, పసరగొండ మనశ్విని, రాజారపు శిరీష, సొరపు రాకేష్, వినేకర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు గణేష్ , రఘు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా పాల పంపిణీ

కిషన్ ప్రత్యక్ష సాక్షి మహాదేవపూర్

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కాలేశ్వరం శ్రీ ఆది ముక్తేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన భక్తుల కోసం గ్రామ ఉప సర్పంచ్ సుధీర్ కుమార్ 30 లీటర్ల పాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు పాలను పంపిణీ చేశారు. పవిత్రమైన రోజున భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





హనుమకొండలో పల్స్ పోలియో విజయవంతం

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

హనుమకొండ లోగల వడ్డేపల్లిలోని ఇంటింటా పల్స్ పోలియో ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో బస్సు స్టాండ్ లో , రైల్వే స్టేషన్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం రోజున నిర్వహించారు. ఈ పోలియో చుక్కలు పుట్టిన పిల్లవాడి నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు తప్పక వేయించాలని ఎలాంటి వ్యాధులు లేకుండా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

ముత్యంపేట ఎఫ్ఎసిఎస్ చైర్మన్‌గా ఎదులాపురం రమేష్..

దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

మల్లాపూర్ మండలం ముత్యంపేట వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా ముత్యంపేట గ్రామానికి చెందిన ఎదులాపురం రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్యంపేట రాఘవపేట్ ప్రజల అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ వ్యవసాయ అభివృద్ధికి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేలు నరేష్ ,ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గం ,ఎన్నుకోబడిన ఫ్యాక్స్ నూతన కార్యవర్గం, నత్తి రాము, లక్ష్మణ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు



ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా రాజన్న ఆలయ పనులు చేపట్టాలి

బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరసన దీక్ష

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి, పునరుద్ధరణ పనులను ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభమై ఏడాది దాటినా, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిపై స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు. ఆలయ ప్రాచీన చరిత్రకు సంబంధించిన అంశాలు, తొలగించిన నిర్మాణాలు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే నిర్మాణాల వివరాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆలయ ప్రాచీన వైభవం, పవిత్రత, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ఎలాంటి విఘాతం కలగకుండా పనులు జరగాలని కోరారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు నిరసన దీక్ష చేపట్టనున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలతో పాటు రాజన్న భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని రాపెల్లి శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

వానాకాలం ఆ సమస్యలు వేధిస్తున్నాయా..

వేపతో చక్కటి పరిష్కారం..!



మన దేశంలోని సాంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు చాలా ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వానాకాలంలో సంక్రమించే చర్మ సంబంధితమైన సమస్యల కు వేపకు మించిన పరిష్కారం లేదని నిపుణులు చెబుతున్నారు. వేప నూనె, వేప ఆకులు, వేప పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను సమస్యల పరిష్కారానికి వినియోగించ వచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ లాంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలిత ంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం చూపుతుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినా లతో పూడుకుపోతాయి. అది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి స్వాంతన దొరుకుతుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జీమా అంటారు. ఈ సమస్య ఉ న్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేపలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎగ్జీమా నుంచి ఉపశమనం కలిగిస్తాయని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఫైటో కాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జీమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయని అంటున్నారు. సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది.

వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉందని తెలుపుతున్నారు. అదేవిధంగా వానాకాలంలో అథ్లెట్స్ ఫూట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే వేపలోని యాంటీఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

మఖానా.. మంచిదేనా?



'ఫూల్ మఖానా'ను చాలామంది హెల్దీ స్నాక్స్‌గా తీసుకుంటున్నారు. శరీరానికి కావాల్సిన ప్రొటీన్, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లను పొందుతున్నారు. ఆరోగ్యానికి భరోసానిచ్చే ఈ తామర విత్తనాలు.. కొందరికి మాత్రం హాని కలిగిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు.. 'మఖానా'కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.గర్భిణులు మఖానాను పరిమితంగానే తీసుకోవాలి. వీటిని ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో వేడి ఉత్పత్తి అవుతుంది. దాంతో అసౌకర్యం ఏర్పడుతుంది. కాబట్టి, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే.. మఖానాను తినాలి. కిడ్నీ సమస్యలతో బాధపడేవారికీ.. మఖానా మంచిది కాదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మూత్రపిండాల సమస్య ఉ న్నప్పుడు.. శరీరంలో పొటాషియం స్థాయిలు పెరుగుతాయి. దీర్ఘకాలంలో గుండె సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, కిడ్నీరోగులు 'మఖానా' ముట్టకుంటేనే బెటర్! మఖానా తింటే కొందరిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే ఫైబర్.. కొన్నిసార్లు గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను సృష్టిస్తుంది. అల్సర్, గుండెల్లో మంట, ఇతర జీర్ణ సమస్యలుంటే.. మఖానాను పక్కన పెట్టేయాలి. కొందరిలో 'మఖానా' అలెర్జీలకు దారితీస్తుంది. చర్మంపై దద్దుర్లు, దురద, ఇతర ఇన్‌ఫెక్షన్లు కనిపిస్తాయి. మఖానా తిన్నప్పుడు ఏదైనా అలెర్జీ వచ్చినట్లయితే.. వీటికి దూరంగా ఉండాలి. తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. మఖానాలో కార్బోహైడ్రేట్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు వీటికి దూరంగా ఉండటమే మంచిది. వైద్యుడి సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి.

నేరేడు పండ్ల లాభాలు తెలిస్తే వదలరు..

వేసవికాలంలో లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. ఇందులో విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కావున వీటిని తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండింటి లోనూ దీన్ని ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. దీనిలో ఉండే జామున్, జాము సీన్ వంటి రసాయనాలు రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించడం లో సహాయపడతాయి. అలాగే, ఇందులో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ సమ స్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వైరస్, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. అలాగే, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు దీని తినొచ్చు. ఇందులో తక్కువ కేలరీలు, అధిక



ఫైబర్ ఉంటుంది. కావున దీన్ని తీసుకున్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యానికి కూడా నేరేడు ఉపయోగపడుతుంది. ఇందులోని విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. ఇది కాలేయా న్ని శుభ్రపరచి ఫ్యాటీ లివర్ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది.

షుగర్ ఉన్నా.. ఈ నాలుగు ఫ్రూట్స్ తినొచ్చు!

సాధారణంగా పండ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి, అందులో చక్కెర ఉంటుందని, డయాబెటిస్ ఉన్నవారు తినకూడదని అనుకుంటారు. అయితే కొన్ని పండ్లను మధుమేహులు కూడా నిరభ్యంతరంగా తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతూనే, అవసరమైన పోషకాలను అందించే నాలుగు పండ్ల గురించి తెలుసుకుందాం.

ఆహారపు అలవాట్లపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది మధుమేహ రోగులు పండ్లకు దూరంగా ఉంటారు. పండ్లలో సహజ సిద్ధమైన చక్కెర ఉంటుందనే భయంతో వాటిని తినడానికి సందేహిస్తారు. కానీ కొన్ని పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) కలిగి ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. అటువంటి పండ్లను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన రీతిలో పోషకాలను పొందవచ్చు.

డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేసే పండ్లు

యాపిల్స్: వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన భావన కలిగి, అనవసరమైన స్నాక్స్ తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.

నారింజ: విటమిన్ సి కి గొప్ప వనరు అయిన నారింజలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతాయి.



బెర్రీ పండ్లు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించడంలో కూడా దోహదపడతాయి.

కివి ఫ్రూట్స్: కివిలో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

అయితే, మధుమేహులు పండ్లను తీసుకునేటప్పుడు వాటి పరిమాణంపై శ్రద్ధ వహించాలి. ఏవైనా సందేహాలుంటే, మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ ఆరోగ్య పరిస్థితికి తగిన సలహాలను అందిస్తారు.

నాన్ వెజ్ తినలేని వారికి వరం ఈ గింజలు.. తరచూ తింటే ఎన్నో లాభాలు..!



మనం ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం వ్యాయామం చేయడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తినాల్సి ఉ ంటుంది. కొందరు వ్యాయామం అయితే చేస్తారు కానీ అనారోగ్యకరమైన ఆహారాలను తింటారు. దీంతో వ్యాయామం చేసిన ఫలితం దక్కదు. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం కూడా ముఖ్యమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అలాంటి ఆరోగ్యకరమైన శక్తినిచ్చే ఆహారాల్లో రాజ్మా గింజలు కూడా ఒకటి. ఇవి చిక్కుడు జాతికి చెందినవి. చూసేందుకు ముదురు గోధుమ రంగులో అచ్చం కిడ్నీల్లాగే ఉంటాయి. అందుకనే ఈ గింజలను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. రాజ్మా గింజలను ఉత్తరాది వారు ఎక్కువగా తింటారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఈ గింజలను తినడం వల్ల శక్తి లభించడమే కాదు, పోషకాలను కూడా పొందవచ్చు. అలాగే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రాజ్మాను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధికంగా ప్రోటీన్లు..: రాజ్మా గింజల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. దీని వల్ల శరీర కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కప్పు రాజ్మా గింజలను తింటే చాలు మనకు రోజుకు కావల్సిన ప్రోటీన్లు మొత్తం లభిస్తాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి రాజ్మా గింజలు ఉ త్తమ ఆహారం అని చెప్పవచ్చు. అలాగే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం అధికంగా చేసే వారు సైతం ఈ గింజలను తినవచ్చు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. కండరాలు నిర్మాణమవుతాయి. మళ్లీ ఉత్సాహంగా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. బలహీనంగా ఉన్నవారు రాజ్మాను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

మలబద్ధకానికి చెక్..: ఈ గింజలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. ఈ గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..: రాజ్మా గింజల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తుంది. రాజ్మాను తింటే శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ గింజల్లో ఫైబర్, పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు ఉన్నవారు ఈ గింజలను తింటే త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఇలా రాజ్మా గింజలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

కొబ్బరి నీళ్లు ఎన్ని తాగాలి?



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలని అందరికీ తెలిసిందే. ఎవరికైనా చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా 90% కొబ్బరి నీళ్లు తాగమని సలహా ఇస్తుంటారు. రోగాలతో ఉన్నవాళ్లకే కాదు ఆరోగ్యంగా ఉన్నవాళ్లకూ ఇందులో ఉండే పోషకాలు అవసరమే. అయితే, అధికంగా పోషకాలు ఉండే కొబ్బరి నీళ్లను ఎన్ని తాగాలి? ఎన్నిసార్లు తాగాలో అవగాహన తక్కువే! పరిమితిని మించితే ఔషధం కూడా వికటిస్తుంది. ఎక్కువ మోతాదులో లవణాలు ఉండే కొబ్బరి నీళ్లను పరిమితంగా తాగడమే మేలని చెబుతున్నారు నిపుణులు. కొందరైతే.. కొబ్బరినీళ్లు లీటర్ బాటిల్ కొని గటగటా తాగేస్తుంటారు. ఇంకొందరు రెండుసార్లు విరామం ఇస్తూ లీటర్ పట్టిస్తారు. అన్నేసి కొబ్బరినీళ్లు తాగితే.. కిడ్నీలు, ఇతర అవయవాలపై భారం పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి 150-200 మిల్లీలీటర్లు తాగితే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యవంతులు వారంలో మూడు నుంచి నాలుగుసార్లు కొబ్బరినీళ్లు తాగొచ్చు. అది కూడా ఉదయం, సాయంత్రాల్లో శారీరక శ్రమ చేసిన తర్వాత లేదా వ్యాయామం ముగించిన తర్వాత కొబ్బరి నీళ్లు తాగడం మేలు! కొబ్బరి నీళ్లలో ఉ ండే పొటాషియం రక్తపీడనాన్ని నియంత్రణలో ఉంచుతుంది. శరీరానికి కావాల్సిన గ్లూకోజ్‌ను వేగంగా అందిస్తుంది. కాళ్ల తిమ్మిర్లు తగ్గిస్తుంది.

మీకు ఈ నట్స్ గురించి తెలుసా..?

రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు..!

బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడామనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి. ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..:టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థనుఆరోగ్యంగా ఉంచుతుంది.పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతోమలబద్ధకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

గుండె సంరక్షణకు..: టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉ ంటుంది.

ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.

డయాబెటిస్ ఉంటే..: టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

గౌడ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక కౌండిన్య మహర్షి!

మంథనిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కౌండిన్య మహర్షి జన్మదిన వేడుకలు

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

కార్తీక మాసంలో ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం మంథని గౌడ సంఘ నాయకులు

గౌడ జాతి మూలపురుషుడిగా, ఆధ్యాత్మిక మార్గదర్శిగా భావించే మహర్షి కౌండిన్య జన్మదిన వేడుకలను మంథని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పవిత్ర సమయంలో, మంగళవారం రోజున మహర్షి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని గౌడ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌండిన్య మహర్షిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను, గౌడ జాతి పూర్వీకుల చరిత్రను, కులవృత్తి గొప్పతనాన్ని గుర్తుచేసుకున్నారు.

గౌడ జాతి చరిత్రకు మూలస్తంభం కౌండిన్య మహర్షి

గౌడ పురాణ సంప్రదాయం ప్రకారం కౌండిన్య మహర్షి బ్రహ్మదేవుని నుంచి జన్మించిన మహర్షిగా ప్రసిద్ధి చెందారు. శివపార్వతుల అనుగ్రహంతో ఆదిగౌడ్, అమరగౌడ్, వేదగౌడ్, విప్రగౌడ్, పుంగమగౌడ్ అనే ఐదుగురు కుమారులకు జన్మనిచ్చినట్లు గౌడ పురాణం వివరిస్తుంది. ఈ వంశ పరంపరను గౌడ సమాజం తమ మూలాలుగా భావిస్తూ తరతరాలుగా మహర్షిని ఆరాధిస్తోంది.

కౌండిన్య మహర్షి పేరు గౌడ సమాజానికి కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు.. అది ఒక వారసత్వం, ఒక సంస్కృతి, ఒక ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రకృతితో మమేకమై జీవించడం, శ్రమను నమ్ముకోవడం, వృత్తిని గౌరవించడం వంటి విలువలు గౌడ సమాజ జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి.

కష్టాన్ని నమ్ముకున్న కులవృత్తి.. తరతరాల వారసత్వం

గౌడ సమాజ చరిత్రలో కల్లుగీత వృత్తికి విశిష్టమైన స్థానం ఉంది. తాటి, ఈత చెట్లను ఆధారంగా చేసుకొని ప్రకృతి ప్రసాదించిన వనరులతో జీవనోపాధి పొందుతూ సమాజానికి తమ వృత్తి ద్వారా సేవలందించిన ఘనత గౌడ పూర్వీకులది. ఎండ, వానలను లెక్కచేయకుండా చెట్లను ఎక్కుతూ, ప్రాణాలను సైతం పణంగా పెట్టి కష్టపడి జీవనం సాగించిన గీత కార్మికుల శ్రమ, ధైర్యం, అంకితభావం వెలకట్టలేనివి.తమ పూర్వీకులు చూపిన వృత్తి మార్గాన్ని గౌరవిస్తూ,



వారి కష్టాలను, త్యాగాలను గుర్తుచేసుకుంటూ నేటి తరాలు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కులవృత్తిని కాపాడుకోవడంతో పాటు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లోనూ అభివృద్ధి సాధించి సమాజంలో గౌడ జాతి ప్రత్యేక గుర్తింపును మరింత బలోపేతం చేసుకోవాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

ఐక్యతే బలం.. వారసత్వాన్ని కాపాడుకోవడమే లక్ష్యం

కౌండిన్య మహర్షి జన్మదిన వేడుకలు నిర్వహించడం ద్వారా గౌడ సమాజంలో ఐక్యత, సోదరభావం, సామాజిక చైతన్యం మరింత పెంపొందుతాయని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా మహర్షి చరిత్రను భావితరాలకు అందించడం, గౌడ సంస్కృతి సంప్రదాయాలను కాపాడటం, యువతకు జాతి చరిత్రపై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు.

కార్తీక మాసం ఆధ్యాత్మికతకు, భక్తిభావానికి ప్రతీకగా నిలిచే పవిత్ర సమయం. అలాంటి పవిత్ర మాసంలో కౌండిన్య మహర్షి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక తృప్తిని కలిగించిందని మంథని గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు.మహర్షి ఆశీస్సులతో గౌడ సమాజంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, గౌడ జాతి ఐకమత్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, పూర్వీకుల వారసత్వం భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా : సర్పంచ్ వెంకటమ్మ బాపు

తిరుపతి ప్రత్యక్ష సాక్షి మంచిర్యాల జిల్లా స్టాప్ రిపోర్టర్



మంచిర్యాల జిల్లా, కోటపల్లి మండలం, కొండం పేట, గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, బాపు, విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి మండలం కొండంపేట గ్రామ అభివృద్ధిలో మేము అగ్రభాగాన ఉంటామని ఇప్పటివరకు సంక్షేమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు 15, కట్టించామని, గ్రామీణ ఉపాధి హామీ పనులు నడుస్తున్నాయన్నారు, సీసీ, రోడ్లు, డ్రైనేజీలు, మురికి కాలువలు, గ్రామంలో మౌలిక సదుపాయాలు, ప్రజా సమస్యలు, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వాళ్ళని వారి సమస్యలను పరిష్కరిస్తూ, మరోవైపు గ్రామ అభివృద్ధికై భవిష్యత్తులో మరింత ముందుకు పోయేలా చూస్తామని, చెన్నూరు ఎమ్మెల్యే, అయినా మంత్రివర్యులు, గడ్డం వివేక్ అదేవిధంగా ప్రముఖ నాయకులు కోటపల్లి మండల, మాజీ జడ్పిటిసి రామ్ రెడ్డి, గారి సలహాల, సూచనల, మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకుఅందేలా కృషి చేస్తానని ఎక్కడ ఉన్నటువంటి బిఆర్ఎస్, వార్డు సభ్యులు, కూడా గ్రామ అభివృద్ధి కొరకు మేము మేము కూడా మీతో సహకరిస్తామని తెలిపారు, ప్రతిపక్షం కాకుండా మిత్రపక్షంగానే అంత కలిసిమెలిసి కమిట్మెంట్ ఉండి

గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నామన్నారు, వారు మేము ఇదే లక్ష్యంతో ముందుకు నడిపిస్తామని భవిష్యత్తులో గ్రామాభివృద్ధిని తోడ్పాటు పాటుపడతామన్నారు, భవిష్యత్తులో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాలకవర్గంతో వారి సహకారంతో ముందుకు మరింత నడిచి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు, అదేవిధంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు, గతంలో టిఆర్ఎస్, ప్రభుత్వం లో పేదలకు ఏమాత్రం సంక్షేమ పథకాలు అందలేదని వారికి ఏమాత్రం పేదలను అభివృద్ధి చేసేటువంటి కోణంలో ప్రజాప్రతినిధులు కేవలం పార్టీ కార్యకర్తల అభివృద్ధి కోసం మాత్రమే వారి దృష్టి పెట్టారని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని పేదల అభివృద్ధి ధ్యేయంగానే సంక్షేమ ప్రజలకాలను అమలు చేస్తుందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతి పేదోడికి అందజేసి తట్టు ఆ విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు, అంతేకాకుండా ఎన్నికల్లో వచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తుందని తెలిపారు, పోడు భూములకు పట్టాలిచ్చి, ఆదివాసి గిరిజన బిడ్డలను ఆదుకుంటుందని భూమిలేని పేదలందరికీ మూడెకరాల భూమి ఇస్తుందన్నారు,

భక్తులతో కిక్కిరిసిన కాళేశ్వరాలయం

కార్తీక పౌర్ణమి వేళ దీపకాంతులతో వెలిగిన కాళేశ్వర క్షేత్రం.. భక్తులతో సందడిగా మారిన ఆలయ ప్రాంగణం





ప్రత్యక్ష సాక్షి కిషన్ ప్రత్యక్ష

దక్షిణ కాశిగా పేరుగాంచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్తీక మాసంలో అత్యంత విశిష్టమైన పర్వదినంగా భావించే కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. శివకేశవులను భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి కార్తీక దీపారాధనలు నిర్వహించారు. దీపాల వెలుగులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో కనువిందు చేశాయి. కార్తీక మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యత ఉండటంతో భక్తులు భక్తిపారవశ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా కాళేశ్వర క్షేత్రంలో నెలకొన్న భక్తి వాతావరణం, దీపాల వెలుగులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

కార్తీక మాస భక్తిపారవశ్యంలో మంథని గోదావరి తీరం..

గోదావరి హారతులు.. పవిత్ర స్నానాలు.. ఉసిరి చెట్టు కింద దీపారాధనలు!



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

కార్తీక మాస పవిత్రతను చాటుతూ కార్తీక మంగళవారం రోజున మంథని గోదావరి తీరం భక్తిపారవశ్యంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు భక్తిశ్రద్ధలతో గోదావరి మాతకు హారతులు సమర్పించి, పవిత్ర గోదావరిలో స్నానమాచరించారు. అనంతరం ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కార్తీక మాసంలో నదీస్నానం, దీపారాధన, ఉసిరి వృక్ష పూజలకు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో వెలిగించే ప్రతి దీపం అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని ప్రసరింపజేస్తుందని భక్తుల విశ్వాసం. శివనామస్మరణలు, భక్తి గీతాల మధ్య గోదావరి తీరంలో వెలిగిన దీపాల కాంతులు కనువిందు చేశాయి. హరహర మహాదేవ శంభో శంకర నామస్మరణలతో మంథని గోదావరి తీరం మార్మోగుతూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచింది.

నాగమఠం ఆశ్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతుల ప్రత్యేక పూజలు..





టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

మంథని నియోజకవర్గంలోని ప్రజలంతా పాడి పంటలు, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్- శైలజ దంపతులు కోరుకున్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం నందిగామ గ్రామంలోని శ్రీ మహాకాళేశ్వర దేవస్థానం నాగమఠం ఆశ్రమాన్ని మంగళవారం వారు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీశ్రీశ్రీ కాల నాగ మహార్షి పుట్ట దంపతులకు పూర్ణకుంభస్వాగతం పలికారు.

అనంతరం ఆలయంలోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, లింగాభిషేకం, యజ్ఞం నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు మాజీ సర్పంచ్ చీకట్ల లింగాగౌడ్ మంథని బిఆర్ఎస్ నాయకులు పీక మల్లేష్. తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షల ఇందిరాగాంధీ జీవిత బీమా పథకం ప్రారంభం

అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కౌన్సిలర్ లైశెట్టి రజిత రాజు

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



మంథని మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పోచమ్మవాడలో రూ. 5 లక్షల ఇందిరా గాంధీ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ లైశెట్టి రజిత రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఇందిరా గాంధీ జీవిత బీమా పథకాన్ని అర్హులైన వార్డు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో జీవిత బీమా ఎంతో కీలకమని, రేషన్ కార్డు కలిగి ఉండి 18 నుండి 59 సంవత్సరాలు కలిగిన వారు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆఫీసర్, ఆర్పీలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ బాబు విమర్శించే అర్హత పుట్ట మధుకు లేదు..

మచ్చలేని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు బిఆర్ఎస్ హయాంలో చేసింది శూన్యం

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



రాష్ట్రంలో అవినీతి రహిత మున్సిపాలిటీగా మంథని కి పేరు ఉందని, మంత్రి శ్రీధర్ బాబు విమర్శించే అర్హత పుట్ట మధుకు లేదని పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులను విమర్శించడమే పనిగా పెట్టుకున్న పుట్ట మధు మతిభ్రమించిందని ఆయన పేర్కొన్నారు. వేలాది కోట్లతో మంతిని ప్రాంత అభివృద్ధికి బాటల్ వేస్తున్న శ్రీధర్ బాబు ఏ ఒక్క రోజు కమిషన్లకు కక్కుర్తి పడలేదని కమిషన్లకు కక్కుర్తి పడ్డ వ్యక్తిత్వం మీదని మధుకుహితో పలికారు. కని విని ఎరుగని రీతిలో మంథని, కాళేశ్వరం పుష్కర ఘాట్ పనులు శరవేగంతో జరుగుతున్నాయని అది చూసి ఓర్వలేక విమర్శించడం తగదన్నారు.

మీ ప్రభుత్వ హాయంలో 2018లో ఎస్టీ హాస్టల్, 2021లో ఎస్సీ హాస్టల్ భవనంలో నడిపారని మంత్రి శ్రీధర్ బాబు వాటికి పక్కా భవనాలు నిర్మించడం ఓర్వలేని తనమన్నారు. కాంట్రాక్టర్ ల దగ్గర కమిషన్లు తీసుకున్న చరిత్ర మీదనే, అలాగే కాంట్రాక్టర్లను కొట్టిన చరిత్ర కూడా మీదని ఆయన గుర్తు చేశారు. అనంతరం వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, మాట్లాడుతూ గతంలో మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న మంథనిని మున్సిపాలిటీ గా మార్చి ప్రజలపై పన్నుల భారం పెంచారని, నిరుపేదలకు ఉపాధి హామీ పథకం పనులు లేకుండా చేశారని అన్నారు. మంథనిలో నూతనంగా ప్రభుత్వ భవనాలు అలాగే నాలుగు లైన్ల రోడ్లు మంత్రి శ్రీధర్ బాబు దీర్ఘకాలిక అభివృద్ధికి పాటుపడుతుండడాన్ని పుట్ట మధు ఓర్వలేక పోతున్నాడని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీకి మున్సిపాలిటీకి తేడా తెలియకపోవడం ఆయన అవివేగానికి నిదర్శనం అన్నారు. మున్సిపాలిటీకి నూతన భవనం నిర్మించడంపై అవగాహన కలిగి ఉండాలని అనేక డిపార్ట్మెంట్లు మున్సిపాలిటీ కిందికి వస్తే అన్న విషయం తెలుసుకోవాలన్నారు.

పాత కోర్టు ద్వారా ప్రాంతాన్ని ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించినందువల్ల మంథనిలో ఉన్న గెస్ట్ హౌస్ ను న్యాయమూర్తుల భవన సముదాయానికి కేటాయించిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, ఎల్లంకి వంశీధర్, కర్రు లింగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లైసెట్టి రాజు, జంబోజు సమ్మయ్య, వేముల సమ్మయ్య గౌడ్,ఎరుకల రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు

వేకువజామున శివలింగానికి అభిషేకాలు.. భక్తులతో కిక్కిరిసిపోయిన దేవాలయాలు..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్‌లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామునే భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వేకువజామున శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, పుష్పాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి, వేదమంత్రోచ్చారణలు, మంగళహారతులు, భక్తి గీతాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభనుసంతరించుకున్నాయి.కార్తీక మాసంలో శివారాధనకు విశేష ప్రాధాన్యత ఉండటంతో భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకొని అభిషేకాలు, దీపారాధనలు నిర్వహించడం విశేషం. కార్తీక పౌర్ణమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలతో సుల్తానాబాద్ లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తితో పూజలు నిర్వహించి



స్వామివార్ల ఆశీస్సులు పొందారు. అలాగే ఇళ్లల్లోనూ కార్తీక పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు...

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com